"మధురమైన పిల్లలూ - మీకు జ్ఞానము యొక్కమూడవ నేత్రాన్ని ఇవ్వడానికి అమరుడైన బాబా వచ్చారు, ఇప్పుడు మీకు మూడు కాలాలు మరియు మూడు లోకాల గురించి తెలుసు"

ప్రశ్న:- ఆత్మిక తండ్రి ఆత్మలకు దేని ఆధారంగా వారసత్వాన్ని ఇస్తారు?

జవాబు:- చదువు ఆధారంగా. ఏ పిల్లలైతే మంచి రీతిలో చదువుకుంటారో, దేహాభిమానాన్ని వదిలి దేహీ-అభిమానులుగా ఉండే పురుషార్థం చేస్తారో, వారికే తండ్రి వారసత్వం లభిస్తుంది. లౌకిక తండ్రి కేవలం కొడుకులకు వారసత్వాన్ని ఇస్తారు కానీ పారలౌకిక తండ్రి సంబంధం ఆత్మలతో ఉంటుంది, అందుకే వారు ఆత్మలకు వారసత్వాన్ని ఇస్తారు.

పాట:- భోళానాథుని కన్నా అతీతమైనవారు...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. స్వయాన్ని ఆత్మగా భావిస్తూ ఆత్మిక తండ్రి నుండి చదువుకొని పూర్తి వారసత్వాన్ని తీసుకోవాలి. సత్యఖండానికి యజమానులుగా అయ్యేందుకు సత్యమైన కథను వినాలి మరియు వినిపించాలి.
2. ఏ తండ్రి నుండి అయితే అనంతమైన వారసత్వం లభిస్తుందో, వారినే స్మృతి చేయాలి. ఏ దేహధారినీ స్మృతి చేయకూడదు. ఈ పాత ప్రపంచానికి నిప్పు అంటుకోనున్నది అందుకే దీనిని చూస్తూ కూడా చూడకూడదు.

వరదానము:- సైలెన్స్ శక్తి ద్వారా తమ రిజిస్టరును శుభ్రం చేసుకునే లోక ప్రియ, ప్రభు ప్రియ భవ

ఎలాగైతే సైన్స్ ఎటువంటి ఆవిష్కరణ చేసిందంటే రాసి ఉన్నదంతా చెరిగిపోతుంది, తెలియనే తెలియదు. అలా మీరు సైలెన్స్ శక్తితో మీ రిజిస్టరును రోజు శుభ్రం చేసుకున్నట్లయితే ప్రభు ప్రియులుగా మరియు దైవీ లోక ప్రియులుగా అవుతారు. సత్యతను, స్వచ్ఛతను అందరూ ఇష్టపడతారు అందుకే ఒక రోజు చేసిన వ్యర్థ సంకల్పాలు లేక వ్యర్థ కర్మల యొక్క రేఖ కూడా రెండవ రోజు ఉండకూడదు, గతించినదేదో గతించిపోయిందని ఫుల్ స్టాప్ పెట్టినట్లయితే రిజిస్టరు శుభ్రంగా ఉంటుంది మరియు యజమాని సంతుష్టమవుతారు.

స్లోగన్:- వ్యర్థ సంకల్పాలు చేయడము మరియు ఇతరులకు వ్యర్థ సంకల్పాలు నడిపించడానికి నిమిత్తులుగా అవ్వడము - ఇది కూడా అపవిత్రత.

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితంగా ఉండేందుకు తమ నేచర్‌ను సరళంగా చేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

మనసు, వాణి, కర్మలలో సరళత మరియు సహనశీలత ఈ రెండూ అవసరము. ఒకవేళ సరళత ఉంది, సహనశీలత లేదు అంటే కూడా అది శ్రేష్టమైనది కాదు. సరళతతోపాటు సహనశీలత ఉన్నట్లయితే శక్తి స్వరూపులు అని అంటారు. శక్తుల చిత్రాలలో సరళత మరియు సహనశీలత, రెండు గుణాలను చూపిస్తారు. ఇప్పటి రిజల్టు ప్రకారం ఒక్కోచోట సహనశీలత ఎక్కువగా ఉంది, ఒక్కోచోట సరళత ఎక్కువగా ఉంది. ఇప్పుడు ఈ రెండింటినీ సమానము చేయండి.

"మధురమైన పిల్లలూ - మీరిప్పుడు సత్యాతి-సత్యమైన రాజయోగులు, మిమ్మల్ని రాజఋషులు అని కూడా అంటారు, రాజఋషులు అంటేనే పవిత్రమైనవారు"

ప్రశ్న:- పిల్లలైన మీరు, మనుష్యులను మాయా రూపీ రావణుడి ఊబి నుండి ఎప్పుడు బయటకు తీయగలరు?

జవాబు:- ఎప్పుడైతే మీరు స్వయము ఆ ఊబి నుండి బయటపడతారో, అప్పుడు బయటకు తీయగలరు. ఊబి నుండి బయటపడిన వారి గుర్తు ఏమిటంటే - వారు ఇచ్ఛా మాత్రం అవిద్యగా ఉంటారు. ఒక్క తండ్రి తప్ప ఇంకేదీ గుర్తుకు రాకూడదు. మంచి వస్త్రాలు ధరించాలి, మంచి పదార్థాలు తినాలి... అనే లోభం ఉండకూడదు, మీరు పూర్తిగా వనవాహంలో ఉన్నారు. ఈ శరీరాన్ని కూడా మర్చిపోయి, నాదంటూ ఏమీ లేదు, నేను ఆత్మను అనేటువంటి ఆత్మాభిమానులైన పిల్లలే రావణుడి ఊబి నుండి మనుష్యులను బయటకు తీయగలరు.

పాట:- నీవు ప్రేమ సాగరుడవు...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. నాది-నాది అన్నదంతా వదిలి స్వయాన్ని ఆత్మగా భావించాలి. ఆత్మాభిమానులుగా ఉండే కృషి చేయాలి. ఇక్కడ పూర్తిగా వనవాహంలో ఉండాలి. ఏదైనా ధరించాలి, తినాలి అనే కోరిక నుండి ఇచ్ఛా మాత్రం అవిద్యగా అవ్వాలి.
2. పాత్రను అభినయిస్తూ కర్మలు చేస్తూ తమ శాంతి స్వధర్మంలో స్థితులై ఉండాలి. శాంతిధామాన్ని మరియు సుఖధామాన్ని స్మృతి చేయాలి. ఈ దుఃఖధామాన్ని మర్చిపోవాలి.

వరదానము:- ఆత్మిక నషా మరియు దయా గుణము ద్వారా విశ్వ నవ నిర్మాణము చేసే విశ్వ కళ్యాణకారీ భవ

విశ్వ కళ్యాణకారులుగా అవ్వడానికి ముఖ్యంగా రెండు ధారణలు అవసరము, ఒకటి - ఈశ్వరీయ ఆత్మిక నషా మరియు రెండు - దయ. ఒకవేళ ఆత్మిక నషా మరియు దయ, రెండు కలిపి ఉన్నాయి మరియు సమానంగా ఉన్నాయి అంటే ఆత్మికత యొక్క స్థితి తయారవుతుంది. కావున ఎప్పుడైనా ఏదైనా కర్తవ్యము చేసినా లేక నోటి ద్వారా పదాలను వర్ణించినా, చెక్ చేసుకోండి - దయ మరియు ఆత్మిక నషా రెండూ సమాన రూపంలో ఉన్నాయా? శక్తుల చిత్రాలలో ఈ రెండు గుణాల సమానతను చూపిస్తారు, దీని ఆధారంగానే విశ్వ నవ నిర్మాణానికి నిమిత్తులుగా అవ్వగలరు.

స్లోగన్:- తండ్రి ప్రేమ ముందు వ్యర్థ సంకల్పాలను అర్పించండి - ఇదే సత్యమైన బలిహారము.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

సదా హర్షితంగా ఉండేందుకు తమ నేచర్‌ను సరళంగా చేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

ఎవరెంత స్వయం సరళంగా ఉంటారో, అంతగానే స్మృతి కూడా సరళంగా ఉంటుంది. ఎవరైతే ప్రతి విషయంలో స్పష్టంగా మరియు స్వచ్ఛంగా ఉంటారో, వారు అంతే సరళంగా ఉంటారు. స్వయం ఎలా ఉంటారో, వారి రచనలో కూడా అవే సంస్కారాలు ఉంటాయి. కావున ప్రతి గుణము యొక్క ప్రాక్టికల్ స్వరూపంగా, ఉదాహరణగా అవ్వండి.

"మధురమైన పిల్లలూ - సూర్యవంశీ రాజ్య పదవిని తీసుకునేందుకు తమదంతా తండ్రికి స్వాహా చేయండి, సూర్యవంశీ రాజ్య పదవి అనగా ఎయిర్ కండిషన్ టికెట్"

ప్రశ్న:- ఈ ప్రపంచంలో పిల్లలైన మీ కన్నా గొప్ప అదృష్టవంతులు ఎవరూ లేరు - ఎలా?

జవాబు:- పిల్లలైన మీ సమ్ముఖంలో అనంతమైన తండ్రి ఉన్నారు. వారి నుండి మీకు అనంతమైన వారసత్వం లభిస్తుంది. ఈ సమయంలో మీరు అనంతమైన తండ్రి, టీచరు మరియు సద్గురువుకు చెందినవారిగా అయ్యి వారి నుండి అనంతమైన ప్రాప్తిని పొందుతారు. ప్రపంచంలోని వారికి అనంతమైన తండ్రి గురించి తెలియను కూడా తెలియదు అన్నప్పుడు మీ వంటి అదృష్టవంతులు ఎలా అవ్వగలరు.

పాట:- గొప్ప అదృష్టవంతులు...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఈ పాత ప్రపంచము నుండి ముఖము తిప్పుకున్న తర్వాత మళ్ళీ మాయ తన వైపుకు ముఖాన్ని తిప్పే విధముగా ఎటువంటి పొరపాటు చేయకూడదు. శ్రీమతాన్ని ఉల్లంఘించకూడదు. తండ్రి నుండి పూర్తి వారసత్వాన్ని తీసుకోవాలి.
2. తండ్రిపై తమదంతా స్వాహా చేసి పక్కా వారసులుగా అయి సత్యయుగీ ఎయిర్ కండిషన్ టికెట్‌ను తీసుకోవాలి. లక్ష్యాన్ని-ఉద్దేశ్యాన్ని బుద్ధిలో ఉంచుకొని పురుషార్థము చేయాలి.

వరదానము:- స్వ-స్థితి ద్వారా సర్వ పరిస్థితులను ఎదుర్కొనే అవ్యక్త స్థితి యొక్క అభ్యాసీ భవ

ఎప్పుడైతే అవ్యక్త స్థితి యొక్క అభ్యాసం చేసే అలవాటు ఏర్పడుతుందో, అప్పుడు స్వ-స్థితి ద్వారా ప్రతి పరిస్థితిని ఎదుర్కోగలుగుతారు. మరియు ఈ అలవాటు న్యాయస్థానానికి వెళ్ళడము నుండి రక్షిస్తుంది, అందుకే ఈ అభ్యాసాన్ని ఎప్పుడైతే న్యాచురల్‌గా మరియు నేచర్‌గా (సహజంగా మరియు స్వభావంగా) చేసుకుంటారో, అప్పుడు న్యాచురల్ కెలామిటీస్ (ప్రకృతి వైపరీత్యాలు) జరుగుతాయి ఎందుకంటే ఎప్పుడైతే ఎదుర్కొనేవారు స్వ-స్థితితో ప్రతి పరిస్థితిని దాటే శక్తిని ధారణ చేస్తారో, అప్పుడు పరదా తెరుచుకుంటుంది. దీని కొరకు పాత అలవాట్ల నుండి, పాత సంస్కారాల నుండి, పాత విషయాల నుండి... పూర్తి వైరాగ్యము కావాలి.

స్లోగన్:- స్వయాన్ని నిమిత్తంగా, చేసేవారిగా భావించినట్లయితే ఏ కర్మలో కూడా అలసట ఉండదు.

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితంగా ఉండేందుకు తమ నేచర్‌ను సరళంగా చేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

స్వచ్ఛమైన మనసు కల పిల్లలు బాప్‌దాదాకు అందరికంటే ప్రియమైనవారు. స్వచ్ఛమైన మనసు కలవారు సదా బాప్‌దాదా హృదయ సింహాసనాధికారులుగా ఉంటారు. వారు వృత్తిలో, దృష్టిలో, మాటలలో, సంబంధ-సంపర్కాలలో సరళంగా మరియు స్పష్టంగా ఒకే విధంగా కనిపిస్తారు. సరళతకు గుర్తు - మనసు, బుద్ధి, మాటలు ఒకే విధంగా ఉండటము. మనసులో ఒకటి, మాటలో మరొకటి ఉండటము - ఇది సరళతకు గుర్తు కాదు. సరళ స్వభావము కలవారు సదా నిర్మాణచిత్తముగా, నిరహంకారిగా, నిస్వార్థంగా ఉంటారు. వారు సరళచిత్తము, సరళ వాణి, సరళ వృత్తి, సరళ దృష్టి కలవారిగా ఉంటారు.

18-06-26 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మేము ఎవరి పిల్లలము అన్న స్మృతిలోనే సదా ఉండండి, ఒకవేళ తండ్రిని మర్చిపోయినట్లయితే సుఖము మాయమైపోతుంది"

ప్రశ్న:- తండ్రి లభించారు అన్న స్థిరమైన సంతోషము ఏ పిల్లలకు ఉంటుంది?

జవాబు:- ఏ పిల్లలైతే ఒక్కరితోనే తమ సర్వ సంబంధాలను జోడించారో, ఎవరైతే ఒక్క తండ్రి స్మృతిలోనే ఉండేందుకు కృషి చేస్తారో, ఏ దేహధారినీ స్మృతి చేయరో, వారికే స్థిరమైన సంతోషము ఉంటుంది. ఒకవేళ దేహధారుల స్మృతి ఉన్నట్లయితే చాలా ఏడవాల్సి ఉంటుంది. విశ్వానికి యజమానులుగా అయ్యేవారు ఎప్పుడూ ఏడవరు.

పాట:- బాల్యపు రోజులను మర్చిపోకండి...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఎప్పుడూ ఏ విషయంలోనూ ముట్టుకుంటే ముడుచుకుపోయేవారిలా అవ్వకూడదు. ఈశ్వరీయ బాల్యాన్ని మరచి వాడిపోకూడదు. ఈ కనుల ద్వారా ఏదైతే కనిపిస్తుందో, దానిని చూస్తూ కూడా చూడకూడదు.
2. ఒక్క తండ్రి స్మృతిలోనే సంపాదన ఉంది, అందుకే దేహధారులను గుర్తు చేసుకుని ఏడవకూడదు. తండ్రిని మరియు వారసత్వాన్ని స్మృతి చేసి విశ్వ రాజ్యాధికారాన్ని తీసుకోవాలి.

వరదానము:- శ్రేష్ఠ మతము ఆధారంగా మాయావీ సాంగత్య దోషము నుండి అతీతంగా ఉండే శక్తి స్వరూప భవ

పిల్లలకు ఒక్క ఫిర్యాదు ఉంటుంది, అదేమిటంటే - సంబంధీకులు వినరు, సాంగత్యము మంచిగా లేదు, దీని కారణంగా శక్తిశాలిగా అవ్వలేకపోతున్నాము అని. కానీ శ్రేష్ఠ మతము ఆధారంగా జ్ఞాన స్వరూపము, శక్తి స్వరూపము యొక్క వరదానులుగా అయి తమ స్థితిని అచంచలంగా తయారుచేసుకోండి. సాక్షిగా అయి ప్రతి ఒక్కరి పాత్రను చూడండి. తమ సతోగుణీ పాత్రలో స్థితులవ్వండి. సదా తండ్రి సాంగత్యంలో ఉన్నట్లయితే తమోగుణీ ఆత్మ యొక్క సాంగత్యపు రంగు యొక్క ప్రభావము పడదు.

స్లోగన్:- కర్మయోగులు అనగా ఎవరైతే కర్మ అనే కల్పవృక్షము యొక్క కొమ్మపై కూర్చొని కర్మలు చేస్తూ కూడా ఉపరామ స్థితిలో ఉంటారో వారు.

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితంగా ఉండేందుకు తమ నేచర్‌ను సరళంగా చేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

ఏ విధంగా కొందరికి విశేషమైన నేచర్ ఉంటుంది, వద్దు అనుకున్నా కానీ ఆ నేచర్‌కు వశమై నడుస్తూ ఉంటారు. ఇలా ఉండాలని నేను కోరుకోవటం లేదు కానీ ఇది నా నేచర్ అని అంటారు. అదే విధంగా పిల్లలైన మీ నేచర్ ఎంత సరళంగా ఉండాలంటే వీరు సహజ యోగులు, స్వతహా యోగులు అని అందరికీ అనుభవమవ్వాలి. ఏం చెయ్యాలి, ఎలా యోగం జోడించాలి... ఈ విషయాలన్నీ సమాప్తమవ్వాలి. సదా సహయోగులుగా ఉన్నారు అనగా యోగులుగా ఉన్నారు. ఈ ఒక్క విషయాన్ని నేచర్‌గా మరియు న్యాచురల్‌గా చేసుకున్నట్లయితే అన్ని సబ్జెక్టులలో పర్ఫెక్ట్ అయిపోతారు.

"మధురమైన పిల్లలూ - శివబాబా మీ పుష్పాలు మొదలైనవాటిని స్వీకరించలేరు ఎందుకంటే వారు పూజ్యునిగా లేక పూజారిగా అవ్వరు, మీరు కూడా సంగమములో పుష్పాల హారాలను ధరించకూడదు"

ప్రశ్న:- భవిష్య రాజ్య సింహాసనానికి అధికారులుగా ఎవరు అవుతారు?

జవాబు:- ఎవరైతే ఇప్పుడు తల్లిదండ్రుల హృదయసింహాసనాన్ని గెలుచుకుంటారో, వారే భవిష్య సింహాసనాధికారులుగా అవుతారు. విచిత్రమేమిటంటే - పిల్లలు, తల్లిదండ్రులపై కూడా విజయాన్ని ప్రాప్తి చేసుకుంటారు. కృషి చేసి తల్లిదండ్రుల కన్నా కూడా ముందుకు వెళ్తారు.

పాట:- ఆకాశ సింహాసనాన్ని వదిలి రండి...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తండ్రి హృదయము రూపీ సింహాసనాన్ని గెలుచుకునే పురుషార్థము చేయాలి. పరివారంలో ట్రస్టీగా ఉంటూ అందరినీ ప్రేమగా నడిపించాలి. మోహజీతులుగా అవ్వాలి.
2. యోగబలంతో ఆత్మను స్వచ్ఛంగా తయారుచేసుకోవాలి. ఈ కనుల ద్వారా అన్నీ చూస్తూ, ఒక్క తండ్రిని స్మృతి చేయాలి. ఇక్కడ పుష్పాల హారాలను స్వీకరించకుండా సుగంధభరితమైన పుష్పాలుగా అవ్వాలి.

వరదానము:- ప్రారబ్ధము పొందాలనే కోరికను త్యజించి మంచి పురుషార్థము చేసే శ్రేష్ఠ పురుషార్థీ భవ

ఎవరైతే పురుషార్థము యొక్క ప్రారబ్ధాన్ని అనుభవించాలనే కోరికను పెట్టుకోరో, వారిని శ్రేష్ఠ పురుషార్థులు అని అంటారు. ఎక్కడైతే కోరిక ఉంటుందో, అక్కడ స్వచ్ఛత సమాప్తమైపోతుంది మరియు ఆలోచించేవారిగా అయిపోతారు. ఎవరైతే ఇక్కడే ప్రారబ్ధాన్ని అనుభవించాలనే కోరికను పెట్టుకుంటారో వారు తమ భవిష్య సంపాదనను జమ చేసుకోవడము తగ్గించుకుంటారు, అందుకే ఇచ్ఛ (కోరిక) కు బదులుగా అచ్ఛా (మంచి) అనే పదాన్ని గుర్తుంచుకోండి. శ్రేష్ఠ పురుషార్థులు సదా మచ్చలేనివారిగా అయ్యే పురుషార్థము చేస్తారు, ఏ విషయంలోనూ ఫెయిల్ అవ్వరు.

స్లోగన్:- కమలపుష్పము వలె అయి సాధనాలను ఉపయోగించండి ఎందుకంటే అవి మీ కర్మయోగానికి ఫలము.

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితంగా ఉండేందుకు తమ నేచర్‌ను సరళంగా చేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

సర్వస్వ త్యాగీ పిల్లలలో ముఖ్యంగా సరళత మరియు సహనశీలతా గుణాలు తప్పకుండా ఉంటాయి. ఇటువంటి పిల్లలు స్వయం హర్షితంగా ఉంటారు మరియు సర్వులను ఆకర్షితం చేస్తారు. వారు పరస్పరం స్నేహీలుగా అవుతారు. ఒకవేళ సరళత లేకపోతే స్నేహము కూడా ఉండదు. ఏ విధంగా సాకార రూపంలో చూసారు, ఎంత నాలెడ్జ్‌ఫుల్‌గా ఉన్నారో, అంతగానే సరళ స్వభావము ఉంది. వృద్ధులతో వృద్ధులుగా, చిన్నపిల్లలతో చిన్నవారిగా ఉన్నారు.

"మధురమైన పిల్లలూ - మీ వద్ద అవినాశీ జ్ఞాన రత్నాల అపారమైన ఖజానా ఉంది, మీరు వాటిని దానము చేయండి, మీ ద్వారము నుండి ఎవరూ తిరిగి వెళ్ళకూడదు"

ప్రశ్న:- సర్వ సంబంధాల శ్యాక్రీన్ అయిన తండ్రి తన పిల్లలకు ఏ శ్రీమతాన్ని ఇస్తారు?

జవాబు:- మధురమైన పిల్లలూ - మీ బుద్ధియోగాన్ని అన్ని వైపుల నుండి తొలగించి నన్నొక్కరినే స్మృతి చేస్తూ ఉండండి. ప్రపంచానికి సంబంధించిన వస్తువులు, మిత్ర-సంబంధీకులు మొదలైనవేవీ గుర్తుకు రాకూడదు ఎందుకంటే ఈ సమయంలో అందరూ దుఃఖాన్ని ఇచ్చేవారు. విశ్వానికి యజమానులుగా అవ్వాలంటే తప్పకుండా 63 జన్మల లెక్కాచారాన్ని సమాప్తము చేసుకునే శ్రమ చేయవలసి ఉంటుంది. అన్నీ మరచి అశరీరులుగా అవ్వండి, అప్పుడు లెక్కాచారాలు సమాప్తమవుతాయి. నేను సర్వ సంబంధాల శ్యాక్రీన్ ను.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తండ్రి ఏదైతే అపారమైన జ్ఞాన ధనాన్ని ఇచ్చారో, అది ధారణ చేసి స్వయము కూడా షావుకార్లుగా అవ్వాలి మరియు అందరికీ దానము కూడా చేయాలి. ఎవరు వచ్చినా, వారి జోలెను నింపాలి.
2. తండ్రి స్మృతితోనే కళ్యాణము జరగనున్నది, అందుకే ఎంత వీలైతే అంత నడుస్తూ-తిరుగుతూ తండ్రి స్మృతిలో ఉండాలి. సర్వ సంబంధాల మాధుర్యాన్ని ఒక్క తండ్రి నుండి తీసుకోవాలి.

వరదానము:- సదా బిజీగా ఉండే విధి ద్వారా వ్యర్థ సంకల్పాల ఫిర్యాదును సమాప్తము చేసే సంపూర్ణ కర్మాతీత భవ

సంపూర్ణ కర్మాతీతులుగా అవ్వడంలో వ్యర్థ సంకల్పాల తుఫానులే విఘ్నాలు కలిగిస్తాయి. ఈ వ్యర్థ సంకల్పాల ఫిర్యాదును సమాప్తం చేయడానికి మీ మనసును నిరంతరము బిజీగా పెట్టుకోండి, సమయాన్ని బుకింగ్ చేసుకునే విధానాన్ని నేర్చుకోండి. మొత్తం రోజంతటిలో మనసును ఎక్కడెక్కడ బిజీ పెట్టుకోవాలి అన్న ప్రోగ్రామ్‌ను తయారుచేసుకోండి. ప్రతిరోజు మీ మనసును 4 విషయాలలో బిజీ పెట్టుకోండి: 1. మిలనము (ఆత్మిక సంభాషణ) 2. వర్ణన (సేవ) 3. మగ్నము 4. లగన్ (తపన). దీనితో సమయము సఫలమవుతుంది మరియు వ్యర్థము యొక్క ఫిర్యాదు సమాప్తమైపోతుంది.

స్లోగన్:- సఫలతను పరమాత్మ ఇచ్చిన జన్మసిద్ధ అధికారంగా భావించేవారే సదా ప్రసన్నచిత్తులుగా ఉండగలరు.

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితంగా ఉండేందుకు తమ నేచర్‌ను సరళంగా చేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

సరళతను తీసుకువచ్చేందుకు కేవలము ఒక్క విషయాన్ని ధ్యాసలో ఉంచుకోవాలి. మీ స్థితి స్తుతి ఆధారంగా ఉండకూడదు. కొంతమంది పిల్లలు కర్తవ్యము యొక్క ఫలం పట్ల ఎక్కువగా కోరికను పెట్టుకుంటారు అందుకే ఒకవేళ స్తుతి జరగకపోతే స్థితి అలజడిలోకి వచ్చేస్తుంది. నింద జరిగితే అనాథలుగా అయిపోతారు. తమ స్టేజ్‌ను వదిలి తండ్రిని కూడా మర్చిపోతారు అందుకే స్తుతి ఆధారంగా స్థితిని ఉంచుకోకూడదు.

21-06-26 ప్రాతఃమురళి ఓంశాంతి "అవ్యక్తబాప్‌దాదా" రివైజ్-15-11-2010 మధువనం

"స్వ పరివర్తన యొక్క గతిని తీవ్రతరము చేసి స్వభావ-సంస్కారాల సమాప్తి సమారోహాన్ని జరుపుకోండి, ప్రతి సంకల్పము, మాట మరియు కర్మలో బ్రహ్మా బాబాను కాపీ చేయండి"

- ఈ రోజు బాప్‌దాదా అందరి మస్తకంలో మెరుస్తున్న మూడు భాగ్యపు గుర్తులను చూస్తున్నారు. ఒకటి – తండ్రి ద్వారా పాలన యొక్క భాగ్యము, రెండు – శిక్షకుని రూపంలో శిక్షణ యొక్క భాగ్యము, మూడు – సద్గురువు ద్వారా వరదానాల భాగ్యము.
- ఈ సమయంలో స్వ పరివర్తనలో విశేషంగా సంస్కార పరివర్తనను, స్వభావ పరివర్తనను తీసుకురావల్సిన అవసరముంది.ఇప్పుడు స్వ పరివర్తన యొక్క గతి తీవ్రంగా ఉండాలి. అయథార్థమైన సంకల్పాలు ఎలా సమాప్తమవ్వాలంటే కాగితంపై బిందువు పెట్టినంత సహజంగా అవ్వాలి.
- ఈ స్వభావ సంస్కారాలు పరివర్తన అవ్వటం ద్వారా మీ అందరి ముఖము మరియు నడవడికతో ప్రత్యక్షత జరుగుతుంది.
- బ్రాహ్మణులు ప్రతి ఒక్కరూ తమ చార్టులో శుభ భావన, శుభ కామనల పట్ల విశేషంగా అటెన్షన్ పెట్టవలసి ఉంటుంది. నేను ప్రతి ఆత్మ పట్ల శుభ భావన, శుభ కామనను ఉంచాల్సిందే అని ఒకవేళ అమృతవేళ నుండి సంకల్పము చేసినట్లయితే పరివర్తన అవ్వాలి అన్న సంకల్పమేదైతే చేసారో, దానిని పూర్తి చేయగలుగుతారు.
- సాధారణ పురుషార్థాన్ని తీవ్ర పురుషార్థంలోకి పరివర్తన చేయండి. సేవతో పుణ్యము తయారవుతున్నప్పుడు ముఖములో సంతోషము కనిపించాలి. ఏదో ఒక విధమైన అలసట ఉండడానికి కారణము ఏదో ఒక విషయంలో నిర్లక్ష్యము ఉంటుంది. చేయాల్సిందే అన్నప్పుడు సంతోషంగా చేయండి.

వరదానము:- సంపూర్ణ సమర్పణ యొక్క విధి ద్వారా నాది అన్న అధికారాన్ని సమాప్తము చేసే సమాన సాథీ భవ

కలిసి ఉంటాము, కలిసి వెళ్తాము మరియు కలిసి రాజ్యము చేస్తాము అన్న ప్రతిజ్ఞ ఏదైతే ఉందో, ఎప్పుడైతే మీరు సహచరుని సమానంగా అవుతారో అప్పుడే ఈ ప్రతిజ్ఞను నిలబెట్టుకోగలరు. సమర్పణత ద్వారా సమానత వస్తుంది. ఎప్పుడైతే సర్వస్వాన్ని సమర్పణ చేసారో, అప్పుడు స్వయం మరియు ఇతరుల అధికారము సమాప్తమైపోతుంది. ఎప్పటివరకైతే ఇతరుల అధికారము ఉంటుందో, అప్పటివరకు సర్వస్వాన్ని సమర్పణ చేయటంలో లోటు ఉంటుంది అందుకే సమానంగా అవ్వలేరు. కావున కలిసి ఉండేందుకు, కలిసి ఎగిరేందుకు త్వరత్వరగా సమానంగా అవ్వండి.

స్లోగన్:- మీ సమయాన్ని, శ్వాసను మరియు సంకల్పాలను సఫలం చేసుకోవడమే సఫలతకు ఆధారము.

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితంగా ఉండేందుకు తమ నేచర్‌ను సరళంగా చేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

ఎవరైతే సరళ స్వభావము కలవారు ఉంటారో, వారిలో సర్దుబాటు శక్తి స్వతహాగా ఉంటుంది. సరళ స్వభావము కలవారు అందరికీ సహయోగులుగా మరియు స్నేహీలుగా కూడా ఉంటారు మరియు ఎంత సరళ స్వభావము కలవారిగా ఉంటారో, అంతగా మాయ కూడా తక్కువగా ఎదుర్కొంటుంది. సరళ స్వభావము కలవారికి వ్యర్థ సంకల్పాలు నడవవు. వారి సమయము కూడా వ్యర్థంగా పోదు. వారి బుద్ధి విశాలంగా మరియు దూరదృష్టి కలదిగా ఉంటుంది, అందుకే వారి ఎదురుగా ఏ సమస్య కూడా ఎదుర్కోలేదు.